సహజ ఉద్భిజ సంపద

- ప్రాథమిక సహజ వనరుల్లో అడవులు ఒకటి.
- వర్షపాతం కలగడానికి, జల గ్రాహక ప్రాంతాల్లో మృత్తికల పరిరక్షణకు, అభివృద్ధికి, ప్రవాహాల క్రమబద్ధీకరణకు, మృత్తికల్లో నీటిని నిల్వచేసే శక్తిని పెంచేందుకు, ఆవరణ సమతుల్యతను కాపాడటంలో అటవీ వనరులు ఉపయోగపడతాయి.
- ఆకర్షణీయమైన ఆదాయాన్ని చేకూర్చడం వల్ల అడవులను జాతీయ సంపదగా పరిగణిస్తున్నారు.
- 2000 – 2001 సం।। లెక్కల ప్రకారం దేశంలో 675538 చ.కి.మీ అటవీ భూమి ఉంది. దేశ భౌగోళిక విస్తీర్ణంలో 20.55% అటవీ భూమి ఉంది.
- 1952 సం।।నాటి జాతీయ అటవీ విధానం ప్రకారం అవరణ సమతుల్యం కాపాడాలంటే సగటున భౌగోళిక విస్తీర్ణంలో 33% భూభాగంలో అడవులు ఉండాలి.
- అటవీ భూమి మధ్యప్రదేశ్‌లో అత్యధికంగా ఉండగా, అడవుల శాతం అరుణాచల్ ప్రదేశ్‌లో అత్యధికంగా ఉంది.
- ఆల్పైన్ ఉద్భిజాలు అధిక వర్షపాతం ఉండే ఎత్తైన హిమాలయ ప్రాంతాల్లో ఉన్నాయి. వాణిజ్య పరంగా ఇవి విలువైనవి.
- జాతీయ సంపదగా పరిగణిస్తున్న అడవుల్లోని విలువైన కలప, వంటచెరకు వల్ల ఆకర్షణీయమైన ఆదాయం సమకూరుతుంది.
- ప్రజలకు ఉపాధి కల్పనకు, దేశానికి విదేశీమారక ద్రవ్య సముపార్జనకు అవసరమైన అటవీ ఉత్పత్తులను పెంచడానికి ప్రభుత్వం కృషి చేయాలి.

4. మార్కులు

1. భారతదేశంలో అడవుల విస్తరణ, ఆర్థిక ప్రాధాన్యతలను వివరించండి?

జ।। భారతదేశం అడవుల విస్తరణ:

- 2000–2001 వ సం।। లెక్కల ప్రకారం మన దేశంలో 675538 చ.కి.మీ అటవీ భూమి ఉంది. ఇది మొత్తం దేశ భౌగోళిక విస్తీర్ణంలో 20.55%
- మధ్యప్రదేశ్‌లో అత్యధికంగా 77265 చ.కి.మీ, హర్యానాలో అత్యల్పంగా 1754 చ.కి.మీ అటవీభాగం ఉంది.
- మధ్యప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర, అరుణాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లో తగినంత అటవీ భూమి ఉంది.
- దేశంలోని మొత్తం అటవీ భూమిలో అత్యధికంగా (62.5%) అరుణాచల్ ప్రదేశ్‌లో ఉంది.

- అటవీ సాంద్రత ఈశాన్య భారతదేశంలో అధికంగా, వాయవ్య భారతదేశంలో అత్యల్పంగా ఉంది.
- అండమాన్, నికోబార్ దీవుల్లో అటవీప్రాంతం ఎక్కువగానే ఉంది.

అడవుల ఆర్థిక ప్రాధాన్యత:

- వర్షాలు సంవృద్ధిగా కురవడానికి, మృత్తికా పరిరక్షణకు, ఆవరణ సమతుల్యతను కాపాడటానికి అడవులు అవసరం.
- వాతావరణ కాలుష్య తీవ్రతను తగ్గించడంలో అడవులు ముఖ్యపాత్రను వహిస్తాయి.
- లక్క, జిగుర్లు, రబ్బరు, వెదురు, కలప, వంటచెరకు మొ।। అటవీ ఉత్పత్తుల వల్ల తగినంత ఆదాయం సమకూరుతుంది.
- పారిశ్రామిక ముడిపదార్థాలు అడవుల్లో లభ్యమవుతున్నాయి.
- గృహనిర్మాణం, వ్యవసాయం, రంగులు, బీడీల తయారీ మొ।। పరిశ్రమలకు, ఔషధ విలువలు కలిగిన అనేక మొక్కలు ఉన్న అడవులు ఆధారమౌతున్నాయి.

2. భారతదేశంలో అడవులను అభివృద్ధి పరచాల్సిన ఆవశ్యకతను పరిశీలించండి?

జ।। - 1952 సం।।పు జాతీయ అటవీ విధానం ప్రకారం ఆవరణ సమతుల్యాన్ని కాపాడటానికి దేశం మొత్తం భూభాగ విస్తీర్ణంలో 33% అడవులుండాలి. అయితే మనదేశంలో అడవుల విస్తీర్ణం 20.55% మాత్రమే. అందువల్ల అడవులను అభివృద్ధి పరచాల్సిన అవసరం ఉంది.
- పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వారికి కావలసిన కలప, వంట చెరకు మొ।। అవసరాలు తీర్చడానికి అడవులని అభివృద్ధి పరచాలి.
- వాయవ్య భారత దేశంలోను, దక్కన్ పీఠభూమిలోను శుష్కతను తట్టుకొనే తుమ్మ, వేప, చింత, పండ్లు మొక్కల వంటి అడవులను, తుఫాను సమయాల్లో వచ్చే సునామీల వల్ల నష్టం కలుగకుండా కోస్తా ప్రాంతాల్లో సరుగుడు, కొబ్బరి, జీడి మామిడి, తాటి, ఈత వంటి తోటల్ని, అభయారణ్యాల్లో టేకు, గుగ్గిలం, మంచి గంధం, రోజ్ ఉడ్, చిర్, దేవదారు, పైన్ మొ।। వృక్ష జాతుల్ని అభివృద్ధి పరచాలి.
- తగినంత వర్షపాతాన్ని పొందటానికి, పారిశ్రామిక ముడిపదార్థాలకై వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి అటవీ వనరులను అభివృద్ధి పరచాలి.
- భూమి, ధనం, రాయితీలు, రుణాలు, సాంకేతిక సహాయం అందించడం ద్వారా అడవుల్ని వృద్ధి పర్చడం వల్ల ప్రజలకు తగిన ఉపాధి కల్పన జరుగుతుంది.

3. ప్రధాన అటవీ రకాలు, వాటి విస్తరణను తెల్పండి?

జ।। ప్రధాన అటవీ రకాలు:

- **సతత హరితారణ్యాలు:** ఇవి పశ్చిమ కనుమల్లో, ఈశాన్య రాష్ట్రాల్లో, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాల మైదానాల్లో, అండమాన్ నికోబార్ దీవుల్లో విస్తరించి ఉన్నాయి.
- **ఋతు పవనారణ్యాలు:** పశ్చిమ కనుమలు, శివాలిక్ కొండలు, చోటానాగపూర్ పీఠభూమి, బడిషా రాష్ట్రం ఈ అడవులు కలవు.
- **ఉష్ణమండల శుష్క ఆకురాల్చు అడవులు:** ద్వీపకల్ప పీఠభూమిలో, గంగా మైదానంలో, హిమాలయాలకు, పశ్చిమ కనుమలకు మధ్య విశాల భాగంలో ఇవి ఎక్కువగా ఉన్నాయి.
- **ఉష్ణ మండల ముళ్ళజాతి అడవులు:** పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లో పాటు, సముద్ర సమీపంలోని దక్కన్ పీఠభూమి ప్రాంతంలో ఇవి ఉన్నాయి.
- **మడ అడవులు:** గంగా, మహానది, కృష్ణా, గోదావరి డెల్టాల్లో తీర ప్రాంతాల్లో ఇవి ఉన్నాయి.
- **అల్పైన్ అడవులు:** మధ్య హిమాలయాల్లో ఇవి ఎక్కువగా విస్తరించి ఉన్నాయి.

2. మార్కుల ప్రశ్నలు

4. ముఖ్యమైన అటవీ ఆధార పరిశ్రమలు ఏవి?

జ॥ అడవులపై ఆధారపడివున్న పరిశ్రమలే అటవీ ఆధార పరిశ్రమలు. వాటి ముఖ్య ఉత్పత్తులను అటవీ ఉత్పత్తులుగా వ్యవహరించవచ్చు.

1. రబ్బరు పరిశ్రమ 2. కాగితం పరిశ్రమ 3. రంగుల తయారీ 4. బీడీ పరిశ్రమ
5. అగ్గి పెట్టెలు, పోక చెక్కల పరిశ్రమ.

ఖాళీలను పూరించండి

1. అటవీభూమి అత్యధికంగా ఉన్న రాష్ట్రం .....
2. మడ అడవులని ..... అని అంటారు.
3. ఏ రాష్ట్రంలో మంచి గంధం చెట్లు ప్రధానంగా ఉన్న అడవులున్నాయి .....
4. జాతీయ అటవీ విధానం ప్రకారం ..... అడవులు ఉండాలి.
5. శివాలిక్ కొండల్లో పెరిగే వృక్షజాతి .....
6. హిమాలయాల్లోని సమశీతోష్ణ అడవులు .....
7. ..... అడవుల్లో టేకు వృక్షాలు సంవృద్ధిగా పెరుగుతాయి.
8. ..... వృక్షాల పేరు మీదుగా సుందర వనాలనే పేరు వచ్చింది.
9. భూమి, ధనం, నారు, రాయితీలు, రుణాలు, సాంకేతిక సహాయం అందచేయటం ద్వారా ప్రజలకు ..... పెంచవచ్చును.
10. ఆవరణ సమతుల్యాన్ని కాపాడటానికి ..... శాతం భూమి లో అడవులు వుండాలి.

సమాధానాలు:

1. మధ్యప్రదేశ్ 2. సుందర వనాలు 3. కర్ణాటక 4. 33% 5. గుగ్గిలం 6.ఆల్పైన్ ఉద్బిజాలు
7. శుష్క ఆకురాల్చు అడవులు 8. సుందరి 9. ఉపాధి అవకాశాలు 10. 33%

బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. **భారతదేశంలో అడవులు ఆక్రమించిన భూ విస్తీర్ణ శాతం**
   ఎ) 20.55 బి) 33 సి) 35.8 డి) 15.9
2. **ఆవరణ సమతౌల్యం కాపాడటానికి కావలసిన అడవుల శాతం**
   ఎ) 20.55 బి) 33 సి) 35 డి) 15.5
3. **అటవీ భూమి అత్యధికంగా ఉన్న రాష్ట్రం**
   ఎ) ఉత్తరప్రదేశ్ బి) మధ్యప్రదేశ్ సి) కేరళ డి) ఆంధ్రప్రదేశ్
4. **ఉష్ణమండల శుష్క అకురాల్చు అడవులు**
   ఎ) పశ్చిమబెంగాల్ బి) ఒడిస్సా సి) హిమాలయాలు డి) కేరళ
5. **గంధపు చెక్క అత్యధికంగా లభించే ప్రాంతం**
   ఎ) కర్ణాటక బి) కేరళ సి) తమిళనాడు డి) ఆంధ్రప్రదేశ్
6. **వంటచెరకు ఎక్కువగా ఈ అడవుల నుంచి లభిస్తుంది.**
   ఎ) ఉష్ణమండల ఆకురాల్చు అడవులు బి) సతతహరిత అడవులు
   సి) మడ అడవులు డి) ఉష్ణ మండల తమతో కూడిన ఆకురాల్చు
7. **'రైల్వే స్లీపర్ తయారీకి' అనువైన కలపని అందించే అడవులు**
   ఎ) మడ బి) సతతహరిత సి)ఆల్పైన్ డి) శుష్క ఆకు రాల్చు
8. **అడవులు అత్యల్పంగా ఉన్న రాష్ట్రం**
   ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు సి) పంజాబ్ డి) హర్యానా
9. **'ముళ్ల జాతి' అడవులు ఎక్కువగా ఉన్న రాష్ట్రం**
   ఎ) రాజస్థాన్ బి) ఆంధ్రప్రదేశ్ సి) నాగాలాండ్ డి) ఉత్తరప్రదేశ్
10. **'సుగంధ ద్రవ్యాలు' ఎక్కువగా పండించే రాష్ట్రం**
    ఎ) కేరళ బి) ఆంధ్రప్రదేశ్ సి) కర్ణాటక డి) తమిళనాడు

జవాబులు

1. ఎ 2. బి 3.బి 4.సి 5.ఎ 6.సి 7.సి 8.డి 9.ఎ 10.ఎ

జతపరచండి

గ్రూప్ – ఎ

1.	ఆల్పైన్ ఉద్భిజాలు	( )	ఎ. కర్నాటక
2.	ఫైన్ సిల్వర్‌ఫెర్	( )	బి. శివాలిక్ కొండలు
3.	మడ అడవులు	( )	సి. శృంగాకార వృక్షాలు
4.	వాయువ్య భారతదేశం	( )	డి. సుందరవనాలు
5.	మంచి గంధం	( )	ఇ.హిమాలయాలు

జవాబులు

1.ఇ 2.సి 3.డి 4.బి 5.ఎ

1.	సతతహరిత అడవులు	( )	ఎ. టర్పంటైన్, రైల్వే స్వీపర్లు
2.	శుష్క ఆకురాల్చు అడవులు	( )	బి. నావలు, న్యూస్ ప్రింట్ తయారి
3.	ఉష్ణమండల ముళ్ళజాతి	( )	సి. చంపక వృక్షం, ఎబొని, లారెల్
4.	మడ వృక్షాలు	( )	డి. టేకు, వెదురు, గుగ్గిలం
5.	శృంగాకార వృక్షాలు	( )	ఇ. కాగితం, అగ్గిపెట్టలు, కలప
			ఎఫ్. అకేషియా, నాగజెముడు
			జి. దేవదారు, సిడారు

జవాబులు

1.ఇ 2.డి 3.ఎఫ్ 4.బి 5.ఎ